ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ.25.08.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు కొత్త ఢిల్లీలో ఫిజీ ప్రధానమంత్రి సితివేని రాబుకాతో సమావేశమై పలు ద్వైపాక్షిక అంశాలపై చర్చిస్తారు.

2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు నుంచి రెండు రోజులపాటు గుజరాత్ లో  పలు కార్యక్రమాలలో పాల్గొంటారు.

3. 130వ రాజ్యాంగ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీల నిరసనలను హోం మంత్రి అమిత్ షా ఖండించారు.

4. 2047 దేశ స్వాతంత్ర్య శత  వార్షికోత్సవాల నాటికి భారత్ ను ప్రపంచ ఐదవ అగ్రస్థాయి క్రీడా దేశంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్ సుఖ్ మాండవీయ తెలియజేశారు.

## REV. FIJI PM - INDIA VISIT

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు  కొత్త ఢిల్లీలో  ఫిజీ ప్రధాన మంత్రి సితివేని రాబుకాతో సమావేశమై ఇరు దేశాల మధ్య గల ద్వైపాక్షిక సంబంధాల విస్తరణ  తో  సహా అనేక అంశాల పై చర్చిస్తారు. మూడు రోజుల భారత పర్యటన నిమిత్తం సతీమణి సులుయేతి రాబుకా , ఆరోగ్య శాఖ మంత్రి, ఉన్నతాధికారుల ప్రతినిధి బృందంతో సహా  ఫిజీ ప్రధానమంత్రి నిన్న భారత్ కు చేరుకున్నారు.  విమానాశ్రయంలో వారికి కేంద్రమంత్రి సుఖాంత మజుందార్ స్వాగతం పలికారు.    అధికార హోదాలో ఇది రబుకా చేపట్టిన తొలి భారత పర్యటన అని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలియజేసింది. నిన్న సాయంత్రం కేంద్రమంత్రి జేపీ నడ్డా, ఫిజీ ప్రధానమంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.  ఈ పర్యటన భారత్ ఫిజీ మధ్య గల చారిత్రక సంబంధాలను మరింత పటిష్ఠ పరచగలదని , ద్వైపాక్షిక సంబంధాలను మరిన్ని రంగాలకు విస్తరించగలదని భావిస్తున్నారు. పర్యటన సందర్భంగా రాబుకా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తో సమావేశమవుతారు. కాగా, భారత ఫిజీ సంబంధాలు పరస్పర గౌరవం, సహకారం, పటిష్టమైన సాంస్కృతిక సంబంధాలు, ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలతో ముందుకు సాగుతున్నాయి. ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేత చేసుకోవడానికి కట్టుబడి ఉన్నాయి.

NSD

## PM GUJARAT VISIT

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ    ఈ రోజు   నుంచి రెండు రోజులపాటు గుజరాత్ లో     పర్యటిస్తారు. ప్రధానమంత్రి ఈ సాయంత్రం .. అహ్మదాబాద్  ఖోడల్ ధామ్ లో   సుమారు  5,400 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలు చేస్తారు. వీటిలో అహ్మదాబాద్ లోని 2,500 కోట్ల రూపాయల విలువైన పట్టణాభివృద్ధి ప్రాజెక్టులు, గాంధీ నగర్ లో 1100 కోట్ల రూపాయల విలువైన విద్యుత్ సరఫరా ప్రాజెక్టులు ఉన్నాయి.   అనంతరం బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. పట్టణాభివృద్ధి, ఇంధనం, రహదారులు, రైల్వేలకు సంబంధించిన ప్రాజెక్టులకు ప్రధానమంత్రి ఈరోజు ప్రారంభోత్సవం చేస్తారు. రేపు  హంసల్పూర్ లోని హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రిక్ తయారీ

ప్రాజెక్టును,  వంద దేశాలకు బ్యాటరీ విద్యుత్ వాహనాల ఎగుమతుల ప్రక్రియను లాంఛనంగా ప్రారంభిస్తారు. గుజరాత్ పర్యటన సందర్భంగా నరేంద్ర మోదీ  1400 కోట్ల రూపాయలకు పైగా విలువైన బహుళ రైల్వే ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తారు.

NSD

**HM-INTERVIEW**

**130వ రాజ్యాంగ** సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీల నిరసనలను హోం మంత్రి అమిత్ షా ఖండించారు. ప్రతిపక్ష నాయకులు జైళ్లల్లో ఉండి కూడా ప్రభుత్వాలు ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు నిరసనలు తెలపడం అప్రజాస్వామికమని అన్నారు. ప్రధాన మంత్రి పదవిని కూడా ఈ బిల్లు పరిధిలోకి తీసుకురావడానికి నరేంద్ర మోదీ కృషి చేశారన్నారు. భారత ప్రజల ప్రాతినిథ్యం చట్టం గురించి ఆయన మాట్లాడుతూ.. ఎవరైనా  ప్రజా ప్రతినిధి రెండేళ్ల పాటు జైళ్లో ఉంటే.. పార్లమెంటు సభ్యులుగా పదవి కోల్పోతారని అన్నారు.

**సౌండ్ బైట్ అమిత్ షా**

ఈ బిల్లుపై ఏర్పాటైన సంయుక్త పార్లమెంటరీ కమిటీని ప్రతిపక్షం బహిష్కరించడం గురించి హోం మంత్రి మాట్లాడుతూ.. జేపీసీ తమ పని తాను చేసుకుపోతుందని చెప్పారు.

nsd

**MANDAVIA:**

2047 దేశ స్వాతంత్ర్య శత వార్షికోత్సవాల నాటికి భారత్ ను ప్రపంచ ఐదవ అగ్రస్థాయి క్రీడా దేశంగా తీర్చిదిద్దాలని ఆశిస్తున్నట్లు కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్ సుఖ్ మాండవీయ తెలియజేశారు. అహ్మదాబాద్ లో నిన్న కామన్ వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీల ప్రారంభోత్సవాల సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ.. క్రీడా రంగంలో మన దేశం శరవేగంతో పురోగమిస్తోందని.. ఈ రంగంలో

అనేక సంస్కరణలు ప్రవేశపెట్టామని చెప్పారు. రానున్న 10 ఏళ్లలో టాప్ -10 క్రీడా దేశంగా భారత్ ను నిలపాలన్న లక్ష్యాన్ని ప్రధానమంత్రి నిర్దేశించారని మాండవీయ వెల్లడించారు. ప్రధానమంత్రి ఆశయానికి అనుగుణంగా దేశ క్రీడా వాతావరణాన్ని రూపొందిస్తున్నామని చెప్పారు. ఈ దిశగా గత పార్లమెంటు సమావేశాల్లో స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్లును ప్రవేశపెట్టామని.. ఈ బిల్లు జాతీయ క్రీడా సమాఖ్యల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపొందించగలదని చెప్పారు.

NSD

**SA PRESIDENT**

రష్యా – ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో శాంతి ప్రయత్నాలకు సంబంధించి దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా పలు ఐరోపా దేశాధినేతలతో టెలిఫోన్ సంభాషణ జరిపారు. ఈ సందర్భంగా ఆయన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ, ఫ్రాన్స్ దేశ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మాక్రోన్, ఫిన్లాండ్ రాష్ట్రపతి అలెగ్జాండర్ స్టబ్ లతో మాట్లాడారు. వీరంతా రామ ఫోసా శాంతి ప్రయత్నాలకు బాసటగా నిలుస్తామని చెప్పినట్లు దక్షిణాఫ్రికా అధికార ప్రతినిధి విన్ సెంట్ మాగ్ వెన్యా వెల్లడించారు. రానున్న రోజుల్లో తమ అధినేత ఇతర ఐరోపా నేతలతో కూడా చర్చలు జరుపుతారని చెప్పారు. రష్యా, ఉక్రెయిన్ ల మధ్య శాంతిని నెలకొల్పేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే సమావేశాలు జరిపిన విషయం తెలిసిందే.

NSD

## CANADA-UKRAINE

శాంతి ఒప్పందంలో భాగంగా భారీ భద్రతా హామీలు ఇవ్వాలన్న ఉక్రెయిన్ అధ్యక్షుడు ఒలొదిమిర్ జెలెన్ స్కీ ఇచ్చిన పిలుపుకు కెనడా ప్రధాన మంత్రి మార్క్ కార్నె మద్దతు ప్రకటించారు. ఒకవేళ ఈ ఒప్పందమే కుదిరితే భద్రతా బలగాలను పంపించడానికి కెనడా సిద్ధమవుతుందని అన్నారు. మార్చిలో పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా ఉక్రెయిన్ సందర్శించిన కార్నె.. నిన్న ఉక్రెయిన్ రాజధాని కీవ్ లో ఆదేశ స్వతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకలకు అమెరికా

అధ్యక్షుడు ట్రంప్ ప్రత్యేక దూత కీత్ కెలాగ్ కూడా హాజరయ్యారు. కాగా, మూడున్నర సంవత్సరాల నుంచి రష్యా.. ఉక్రెయిన్ పై పూర్తిస్థాయి దండయాత్ర ప్రారంభించిన దగ్గర నుంచి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. రష్యా ఉక్రెయిన్ మధ్య శాంతి కోసం ప్రయత్నం చేస్తున్నారు. అయితే యుద్ధానంతర భద్రతా హామీల కోసం ఉక్రెయిన్.. యూరోపియన్ మిత్రపక్షాలతో కలిసి సమర్థవంతమైన ముసాయిదా కార్యాచరణ ఒప్పందాన్ని రూపొందిస్తుంది.

NSD

**BULANDSHAHR - ACCIDENT**

**ఉత్త**రప్రదేశ్ లోని బులంద్ షహర్ లో గత అర్ధరాత్రి 34 వ నంబర్ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలు, ఒక చిన్నారితో సహా 8 మంది చనిపోయారు. 45 మంది గాయపడ్డారు. కొందరు భక్తులు ఉత్తరప్రదేశ్ లోని కస్ గంజ్ నుంచి రాజస్థాన్ కు వెళ్తున్నప్పుడు ఘటల్ గ్రామం సమీపంలో కంటెయినర్ ట్రక్కు, ట్రాక్టర్ ను ఢీ కొనడంతో.. ఈ ప్రమాదం జరిగిందని బులంద్ షహర్ ఏఎస్పీ దినేష్ కుమార్ సింగ్ చెప్పారు.  గాయపడ్డ వారిని కుర్జా ఆస్పత్రికి తరలించారు. ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ట్రక్కును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

NSD

**REV. ISRAEL-GAZA OFFENSIVE**

గాజాలో చాలా వరకు పట్టణ ప్రాంతాలను ముట్టడించేందుకు ఇజ్రాయెల్ చేస్తున్న యోచనలో భాగంగా పోరాట విమానాలను, శతఘ్నులను గాజా నగరంలో మోహరిస్తున్నారు. గాజా నగరంపై సైనిక చర్యకు ముందుకు వెళ్తామని ఇజ్రాయెల్ అధికారులు స్పష్టం చేశారు. ఉగ్రవాద సంస్థ హమాస్ ను పూర్తిగా తుడిచిపెట్టి బంధీలందరినీ విడిపించి ఇజ్రాయెల్ షరతులపై యుద్ధాన్ని ముగించడానికి ఇజ్రాయెల్ రక్షణ దళాలు గట్టి చర్య తీసుకుంటాయని ఆ దేశ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కట్జ్ చెప్పారు.

**Weather:**

ఉత్తరాదిలో వచ్చే రెండు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అప్రమత్తత ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. గుజరాత్, ఒడిశా, రాజస్థాన్, ఉత్తరాఖండ్ లలో అక్కడక్కడ రేపటి వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని సూచించింది. అలాగే అరుణాచల ప్రదేశ్, అస్సాం, మేఘాలయా, బీహార్, చత్తీస్ ఘడ్, కోస్తాంధ్ర, హర్యానా, పంజాబ్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లద్ధాఖ్, గిల్ గిత్, బాల్టిస్తాన్, ముజఫరాబాద్, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, కొంకణ్, గోవా, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్ ఉప హిమాలయ ప్రాంతం, సిక్కింలలో ఈరోజు కొన్ని చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని కూడా ఐఎండీ తెలిపింది. అలాగే ఈ ప్రాంతాల్లో వచ్చే రెండు రోజుల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం పడుతుందని సూచించింది.

NSD

క్రీడలు: ఆర్చరీ:

కెనడాలో జరుగుతున్న  ప్రపంచ యువ అండర్ 18 విలువిద్య విభాగం  లో ఉత్కంఠభరితంగా జరిగిన పోటీలో దక్షిణ కొరియా క్రీడాకారిణి కిమ్ యెవాన్ పై మన దేశ క్రీడాకారిణి శార్వరి సోమనాథ్ షిండే  6-5 పాయింట్ల ఆధిక్యంతో గెలిచి దేశానికి  రెండో స్వర్ణ పతకాన్ని  సాధించారు. కాగా,  శనివారం జరిగిన అండర్-21 ఈవెంట్ లో చికిత తనిపర్తి.. భారత్ కు వ్యక్తిగత విభాగంలో  తొలి స్వర్ణ పతకాన్ని అందించి చరిత్ర సృష్టించారు . చికిత కొరియాకు చెందిన ఎరిన్ పార్క్ పై 142 - 136 పాయింట్ల ఆధిక్యంతో విజయం సాధించారు.

NSD

BWS

ఫ్రాన్స్ రాజధాని ప్యారిస్ లో రేపు ప్రారంభమయ్యే BWF వరల్డ్ చాంపియన్షిప్ పోటీల్లో పాల్గొనేందుకు పీవీ సింధు, లక్ష్యసేన్, హెచ్ ఎస్ ప్రణయ్, సాత్విక్ సాయిరాజ్, రాంకి రెడ్డి, చిరాగ్ శెట్టి తదితరులతో కూడిన మన బృందం సిద్ధంగా ఉంది.

NSD

**GAURAV DP-I 25.8.2025**

**HM-INTERVIEW**

Union Home Minister Amit Shah has lashed out at opposition parties for the protests against the Constitution (130th Amendment) Bill. In an interview with a news agency, Mr Shah alleged that opposition leaders are trying to form and run the government even when they are jailed. He termed the protest by the oppostion parties against the bill as undemocratic. He highlighted that it was Prime Minister Narendra Modi himself who had inisisted on bringing the office of the PM under the aegis of this bill. Quoting the Representation of People Act of India, Mr Shah said, if any elected representative is sentenced for two years or more, then he or she will be relieved from their position as a Member of Parliament.

**BYTE- AMIT SHAH**

**https://x.com/ANI/status/1959837978085261534**

On Opposition boycotting Joint Parliamentary Committe JPC on the 130th Amendment Bill, Mr Shah says, the JPC will do its work and the existing people will work.

**https://x.com/ANI/status/1959841966205665288**

**<><>AKSHITT/BHANU/1043 HRS**

**SHUKLA MP-II 25.08.2025**

**CANADA-UKRAINE**

Canadian Prime Minister Mark Carney told Ukrainian President Volodymyr Zelenskyy that he backed Ukraine's calls for robust security guarantees as part of any peace deal, saying Canada would not rule out sending troops under such a framework. Carney, making his first visit to Ukraine since taking office in March, joined Zelenskyy for a ceremony in central Kyiv yesterday to mark Ukrainian Independence Day, which was also attended by Trump's special envoy for Ukraine, Keith Kellogg.

Three and a half years since Russia's full-scale invasion of Ukraine, US President Donald Trump is leading peace efforts and Ukraine is working with its European allies to draft potential frameworks for post-war security guarantees for Kyiv, which Trump has also expressed openness towards. Zelenskyy has said he wants future security guarantees as part of a potential peace deal to be as close as possible to NATO's Article 5, which considers an attack on one member state as an attack against all.

**BIMAL/REUTERS/0745**

**SHUKLA MP-II 25.08.2025**

**REV. ISRAEL-GAZA OFFENSIVE**

**Planes and tanks have pounded parts of Gaza City as Israel's plans to seize the territory's largest urban area. Residents have spoken of uninterrupted explosions in northern and eastern parts of the city.**

Israeli officials vowed to press ahead with the offensive on Gaza City. Israeli Defence Minister Israel Katz said the IDF (Israel Defense Forces) is acting and will continue to act with full force to defeat Hamas, to secure the release of all the hostages and to bring the war to an end under the conditions set by Israel.

On Friday, Katz had said attack plans has been approved and warned that Gaza City would be razed unless Hamas agreed to Israel's terms to end the war, including the release of all hostages and Israel's permanent security control over the enclave. Earlier, the Israeli military in a statement said it had expanded its assault on the Jabaliya area in the northern Gaza Strip by dismantling terrorist infrastructure above and below ground, eliminating militants, and strengthening operational control in the area. It added that expanding combat into additional areas was aimed at preventing Hamas fighters from regrouping.

**BIMAL/BBC/CB/IANS/0740**

**SHUKLA** **MP-I**
**25.08.2025**
**REV. FIJI PM - INDIA VISIT**

Prime Minister Narendra Modi will hold talks with his Fiji counterpart Sitiveni Rabuka in Delhi today. **Mr Modi will host a lunch in honour of the visiting dignitary. Mr Rabuka arrived in New Delhi yesterday on a three-day visit to India. Mr Rabuka was received by Minister of State for Education Dr Sukanta Majumdar at the airport.** He is accompanied by his spouse Sulueti Rabuka. The delegation include Minister of Health and Medical Services, Ratu Atonio Lalabalavu and senior officials. Union Minister JP Nadda called on the visiting dignitary yesterday evening. **This is the first visit to India by Prime Minister Rabuka in his present capacity. The Prime Minister of Fiji will call on President Droupadi Murmu today evening.** A Report:

***India-Fiji relations are based on mutual respect, cooperation and strong cultural and people-to-people ties. The visit of Prime Minister of Fiji underscores the longstanding and enduring ties between India and Fiji. It reaffirms the continued commitment of both countries to further strengthen the bilateral relationship across all sectors. Over the years, as a major development partner of Fiji, India has supported Fiji in its nation building efforts across key sectors and in the area of capacity building. Development cooperation is a key pillar of India's partnership with Fiji in areas such as agriculture, capacity building, education, health, IT, MSMEs, clean energy and Humanitarian Assistance and Disaster Relief. ANUPAM MISHRA, AKASHVANI NEWS, DELHI.***

**<><>ANUPAM/SUPARNA/0724**

**SHUKLA:JAIRAJ** **MP-I** **25.08.2025**

**BULANDSHAHR - ACCIDENT**

In Uttar Pradesh, at least eight people, including two women and one child were killed and 45 others injured in a road accident on National Highway 34 in Bulandshahr late last night. The incident occurred near Ghatal Village when a container hit a tractor full of devotees. The devotees

of Gogaji were going to Rajasthan's Gogamedi from UP's Kasganj.

Bulandshahr SSP Dinesh Kumar Singh said that the accident happened on NH 34, on the Aligarh border, around 2:15 AM. Around 60-61 people were travelling in a tractor from Kasganj district to Rajasthan. A container coming from behind hit it at high speed due to which the tractor overturned and a large number of people were injured. The injured have been admitted to the hospital in Khurja. The condition of three persons is critical. The truck that caused the accident is in police custody.

**OM AWASTHI/LUCKNOW/MAIL/0750**

**GAURAV : PAWAN DP-I 25.08.2025**

**GUJARAT - PM VISIT**

Prime Minister Narendra Modi will be launching development projects worth over Rs 5,400 Crore in Ahmedabad today. During his two day visit to Gujarat, Mr Modi will also address a public function in Ahmedabad this evening. They include various Urban development projects worth 2,500 crore in Ahmedabad and Gandhinagar and power supply projects worth over 1100 crore.

Our correspondent Aparna Khunt reports:

**(V/C- APARNA KHUNT)**

***"In a major boost to Gujarat's infrastructure, the Prime Minister will inaugurate power distribution projects worth over ₹1,000 crore in Ahmedabad, Mehsana and Gandhinagar under the Uttar Gujarat Vij Company Limited. Implemented under the Revamped Distribution***

***Sector Scheme, these projects will modernize the electricity network, cut losses, reduce outages during adverse weather and ensure safer, more reliable power supply. The Prime Minister will also inaugurate the redevelopment of slums at Ramapir No Tekro under Pradhan Mantri Awas Yojana (Urban), alongside major road-widening works on the Sardar Patel Ring Road and new urban projects to strengthen water supply and sewerage management in Ahmedabad. Further, to enhance public services and digital governance, the Prime Minister will lay the foundation stone of a new Stamps and Registration Building in Ahmedabad West and a State-Level Data Storage Centre in Gandhinagar. Together, the projects will give a big push to modern infrastructure, better public services, and faster growth for Gujarat. APARNA KHUNT, AKASHVANI NEWS, AHMEDABAD."***

<><><>

**APARNA KHUNT/AHMEDABAD/MAIL/1135 HRS**

**SHUKLA MP-I 25.08.2025**

**IMD WEATHER**

India Meteorological Department (IMD) has issued an orange alert

for heavy to very heavy rainfall over Northwestern parts of the country for the next two days. According to the IMD, heavy to very heavy rainfall is expected at isolated places over Gujarat, Odisha, Rajasthan, and Uttarakhand till tomorrow. Heavy rainfall is also very likely at isolated places over Arunachal Pradesh, Assam, Meghalaya, Bihar, Chhattisgarh, Coastal Andhra Pradesh, Haryana, Punjab, Delhi, Himachal Pradesh, Jammu and Kashmir, Ladakh, Gilgit-Baltistan, Muzaffarabad, Uttar Pradesh, Jharkhand, Konkan and Goa, Madhya Pradesh, Sub-Himalayan West Bengal, and Sikkim today. The weather department has also forecast thunderstorms accompanied by lightning and gusty winds at isolated places over these regions for the next two days.

Meanwhile, Delhi-NCR experienced light to moderate rain and thundershowers early in the morning.

**<><>RISHU/ANUPAM/0707**

**SHUKLA:JAIRAJ MP-I 25.08.2025**

**HIMACHAL - RAIN**

Heavy rains continue to lash several parts of Himachal Pradesh, triggering floods, waterlogging, and landslides. Normal life has been severely hit. As per the State Emergency Operation Centre, two national highways and 482 roads are blocked by landslides. Power supply has also been affected with 941 transformers and 95 drinking water schemes disrupted. Meteorological Department has forecast heavy rain in the state till 30th of this month. A report:

**V/C - RITESH**

***The rain continues unabated in Himachal Pradesh with no immediate relief in sight. The Meteorological Centre Shimla has issued an Orange Alert for heavy to very heavy rainfall in the next 12 hours for ten districts of the state-Bilaspur, Hamirpur, Kangra, Kinnaur, Kullu, Mandi, Shimla, Sirmaur, Solan, and Una. In view of the heavy rain warning and to ensure the safety of children, holiday has been declared today in educational institutions across seven districts. According to administrative orders issued by the respective Deputy Commissioners, all educational institutions will remain closed today in Hamirpur, Bilaspur, Chamba, Una, and Kangra districts. Similarly, in Kullu district's Banjar, Kullu, and Manali sub-divisions, and in Mandi district's Paddar, Balichowki, and Karsog sub-divisions, all educational institutions will also remain closed today.Ritesh Kapoor, Akashvani News, Shimla.***

**RITESH KAPOOR/SHIMLAMAIL/0652**